Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 1]** **AMARAVATI, THURSDAY, MARCH 16, 2017.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th March, 2017.

L. A. BILL No. **1** of 2017

**ANDHRA PRADESH INFRASTRUCTURE DEVELOPMENT ENABLING ACT, 2001.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Act, 2017. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect from the 23rd October, 2016.

**2.** In the Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001, (hereinafter referred to as the Principal Act), in section-2,- Amendment of Section 2.

(1) to clause (i), the following proviso shall be added, namely,- Act No. 36 of 2001.

"Provided that unless the parties otherwise agreed the provisions of chapters 5 and 6 of the Act shall not apply to the projects under taken as per provisions of the Act.".

(2) after clause (s), the following new clause shall be inserted, namely,-

"(sa) Implementing Agency, means any department of Government any Government Corporation or Public Sector undertaking and Government Agencies etc., which shall implement their projects independently by following the procedure i. e., Business Rules of their department, and other Rules being followed by respective Government Departments, Government Agencies, Public Sector undertaking respectively. The Infrastructure Authority may be choose to be Implementing Agency and frame its own procedure for such projects.".

(3) clause (ff) shall be omitted.

(4) to clause (ss), the following provisos shall be added, namely,-

"Provided that the interested applicants shall mean only qualified bidders.

Provided further that the proprietary information means and includes the business plan of the proponent viz., Technical data the commercial information and plans or design etc., prepared by proponent but not the revenue share offered by proponent.".

Omission of Section 7.

**3.** In the Principal Act, Section 7 shall be omitted.

**4.** In the Principal Act, in Section 9, sub section (1) shall be omitted.

Amendment of Section 10.

**5.** In the Principal Act, in Section 10,-

(i) in clause (a), the following shall be added at the end, namely,- "for such conceptualized projects"

(ii) Clauses (b) to (p) shall be omitted.

(iii) Clauses (s), (t), (v), (w), (x), (aa) and (bb) shall be omitted.

Omission of Sections 1 and 12.

**6.** In the Principal Act, Sections 11 and 12 shall be omitted.

Substitution of Section 14.

**7.** In the Principal Act, for Section 14, the following new Section shall be substituted, namely,-

Project Identification.

"14.Governments or any Government or Infrastructure Authority or any Government Public Sector undertaking or any Government Agency or local body may conceptualize develop and implement any infrastructure projects by following procedures prescribed for respective departments or such agencies referred above.".

Omission of Sections 15 and 16

**8.** In the Principal Act, for Sections 15 and 16 shall be omitted.

Amendment of Section 17.

**9.** In the Principal Act, in Section 17, in the proviso thereunder, the words "with the approval of the Infrastructure Authority" shall be omitted.

**10.** In the Principal Act, for Section 18, the following new Section shall be substituted, namely,- *Substitution of Section 18.*

Consultant Selection. "18. The Government Agency or Local Authority or public sector undertaking or Infrastructure Authority may select appropriate consultants as may be required to conceptulize, development or implement any infrastructure project by following transparent procedure.".

**11.** In the Principal Act, in section 19,- *Amendment of Section 19.*

(i) in clause II under the heading "Swiss Challenge Approach", sub clauses (iv), (v), (vi) and (vii) shall be omitted.

(ii) to this Swiss Challenge Method, the following sub clause shall be added, namely,-

"(x) the above Swiss Challenge approach shall however be followed in respect of a Project Subject to the approval of Competent Authority"

(iii) to clause III under the heading Competitive Bidding", sub cluase(vii) shall be omitted.

**12.** In the Principal Act, in Sections 20, 22, 23, 24, 25 and 30 for the words "Infrastructure Authority", the word "Government" shall be substituted. *Amendment of Sections 20, 22, 23, 24, 25 and 30.*

**13.** In the Principal Act, Sections 56, 57, 58, 59, 60 and 62 shall be omitted. *Omission of Sections 56, 57, 58, 59, 60 and 62*

**14.** In the Principal Act, in Sections 63 and 64 for the words "Infrastructure Authority", wherever they occur the words, "Government" shall be substituted. *Amendment of Sections 63 and 64.*

**15.** In the Principal Act, Section 65 shall be omitted. *Omission of Section 65.*

**16.** In the Principal Act, in Section 69, in sub section (1), the words "or order or direction of the Infrastructure Authority" shall be omitted. *Amendment of Section 69.*

**17.** In the Principal Act, Section 78 shall be omitted. *Omission of Section 78.*

**18.** In the Principal Act, after Section 83, the following new Section shall be added, namely,- *Insertion of new Section 84.*

Transitional Provision. "84. On and from the date of commencement of The Andhra Pradesh Infrastructure Development Enabling (Second Amendment) Act, 2016, all or any proceedings or proceeding concerned to any project if any pending before the Infrastructure Authority shall be transferred to and dealt with by the State Government as per the provisions of the Principal Act as amended by the said Act, 2016.".

**19.** The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2016 is hereby repealed. *Repeal of Ordinance No. 5 of 2016.*

## STATEMENT OF OBJECTS AND REASONS

Whereas, considering Rapid development of physical and social infrastructure and need to attract private sector participation in development of several infrastructure projects, the Government of Andhra Pradesh brought out the Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001. The said enactment was amended by as from time to time. Among other aspects, under several provisions of the said Principal Act, Infrastructure Authority is also conferred with Advisory and supervisory functions. However during the course of time it is found that there is duplication of same work by several Authorities, and the approval of projects is getting delayed. In fact, in recent past as part of steps taken for ease of doing business the Government has taken several measures to reduce the lengthy procedures in getting approvals for projects without compromising on transparency of such procedure. Further in respect of Swiss Challenge approach there is some ambiguity crept in, in the provisions of Principal Act, which requires more elucidation by amending the concerned provisions. In the light of the above it is necessitated for the Government to simplify the procedural wrangles under the Andhra Pradesh Infrastructure Development Enabling Act as well for speedy approval and granting of 'Public Private Partnership Projects' in the State in order to keep pace with the doubled digit growth as mentioned in vision document of State.

The main changes inter-alia are shown hereunder :-

(1) The implementing agency has been defined as any Department of Government, any Government Corporation, or public undertaking etc.

(2) The prioritised project which is now being provided under the Act is being omitted;

(3) The enabling provision for constitution of committees by the Authority is being omitted.

(4) Certain functions of the Authority are being omitted,

(5) The power of Authority and sending of the report to Government are being omitted,

(6) In the project identification, involvement of Government or any Department of Government is being considered for conceptualisation of the infrastructure projects, and

(7) Some other consequential changes in the Act.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001. (Act No. 36 of 2001), suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No. 5 of 2016) was promulgated by the Governor on the 23rd October, 2016.

The Bill seeks to replace the said Ordinance to give effect to the above decision.

**NARA CHANDRABABU NAIDU**

CHIEF MINISTER

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitutions of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c.).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2017, మార్చి 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 1వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు చట్టము, 2001ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2016 అక్టోబరు 23వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

2001లోని 36వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు చట్టము, 2001లోని 2వ పరిచ్ఛేదములో,-

(1) ఖండము (i)కు ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే, చట్టపు 5వ మరియు 6వ అధ్యాయముల యొక్క నిబంధనలకు పార్టీలు ఇతరవిధముగా అంగీకరించిననే తప్ప, చట్టము యొక్క నిబంధనలను అనుసరించి చేపట్టిన ప్రాజెక్టులకు వర్తించరాదు.".

(2) ఖండము (ఎస్) తరువాత ఈ క్రింది కొత్త ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(ఎస్-ఎ). 'అమలు ఏజెన్సీ' అనగా శాసన ప్రక్రియను అనుసరిస్తూ స్వతంత్రంగా తమ ప్రాజెక్టును అమలుచేయునవి అనగా-తమ శాఖ

యొక్క వ్యవహార నియమావళి మరియు ఆయా ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ ఏజెన్సీలు వరుసగా ప్రభుత్వరంగ సంస్థలు అనుసరించే ఇతర నియమములను పాటిస్తూ ఏదేని ప్రభుత్వ శాఖ, ఏదేని ప్రభుత్వ కార్పొరేషను లేదా ప్రభుత్వ రంగ సంస్థ మరియు ప్రభుత్వ ఏజెన్సీలు మొదలైనవి" అని అర్థము, మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ అట్టి ప్రాజెక్టుల కొరకు తమ సొంత ప్రక్రియను రూపొందించుటకు అమలు ఏజెన్సీగా ఎంపిక చేసుకొనవచ్చును.".

(3) ఖండము (ఎఫ్ ఎఫ్) ను వదిలివేయవలెను.

(4) ఖండము (ఎస్ ఎస్)కు ఈ క్రింది వినాయింపులను చేర్చవలెను, అవేవనగా,-

"అయితే, హితము కలిగిన దరఖాస్తుదారులు అనగా అర్హత కలిగిన బిడ్డర్లు మాత్రమే :

అంతేకాక ఇంకనూ, యాజమాన్య సమాచారం అనగా మరియు ప్రతిపాదకుని వ్యవహార ప్రణాళిక చేరియుండును. అనగా ప్రతిపాదకుడు తయారుచేసిన సాంకేతిక డేటా వాణిజ్య సమాచారం మరియు ప్రణాళికలు లేదా డిజైనులు మొదలైనవి. అయితే ప్రతిపాదకుడు ఇవ్వజూపిన ఆదాయవాటా ఇందులో చేరియుండదు.".

7వ పరిచ్ఛేదమును వదిలివేయుట.

3. ప్రధాన చట్టపు 7వ పరిచ్ఛేదమును వదిలివేయవలెను.

9వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు 9వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)ని వదిలివేయవలెను.

10వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 10వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (ఎ)లో చివరన ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-
"అట్టి భావనాయోగ్యములైన ప్రాజెక్టుల కొరకు"

(ii) ఖండములు (బి) నుండి (పి) వరకు ఉన్న వాటిని వదిలివేయవలెను.

(iii) ఖండములు (ఎస్), (టి), (వి), (డబ్ల్యు), (ఎక్స్), (ఎఎ) మరియు (బిబి)లను వదిలివేయవలెను.

11వ మరియు 12వ పరిచ్ఛేదములను వదిలివేయుట.

6. ప్రధాన చట్టములోని 11వ మరియు 12వ పరిచ్ఛేదములను వదిలివేయవలెను.

7. ప్రధాన చట్టములోని 14వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-. 14వ పరిచ్ఛేదమును ఉంచుట.

"ప్రాజెక్టును గుర్తించుట. 14. ప్రభుత్వములు లేదా ఏదేని ప్రభుత్వ శాఖ లేదా మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ లేదా ఏదేని ప్రభుత్వ పబ్లికు రంగ సంస్థచే లేదా ఏదేని ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక సంస్థ, ఆయా శాఖలకు విహితపరచబడిన కార్య విధానాన్ని అనుసరిస్తూ ఏవేని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల భావనాపరమైన అభివృద్ధి మరియు అమలు మరియు పైన పేర్కొనినట్టి ఏజెన్సీలు.".

8. ప్రధాన చట్టములోని 15వ మరియు 16వ పరిచ్ఛేదములను వదిలివేయవలెను. 15వ మరియు 16వ పరిచ్ఛేదములను వదిలివేయుట.

9. ప్రధాన చట్టము యొక్క 17వ పరిచ్ఛేదములోని అందుగల వినాయింపులో "మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ యొక్క ఆమోదముతో" అను పదములను వదలివేయవలెను. 17వ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టములోని 18వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును ఉంచలెను, అదేదనగా,- 18వ పరిచ్ఛేదమును ఉంచుట.

"సంప్రదింపుదారుని ఎంపిక. 18. ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వరంగ సంస్థ లేదా మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ భావన, అభివృద్ధి లేదా అమలు కొరకు అవసరమగు పారదర్శక ప్రక్రియను పాటిస్తూ, ఏదేని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు సముచితమైన సంప్రదింపుదారులను ఎంపిక చేసుకొనవచ్చును.".

11. ప్రధాన చట్టములోని 19వ పరిచ్ఛేదములో,- 19వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) "స్విస్ ఛాలెంజి అప్రోచ్ పద్ధతి" శీర్షిక క్రింది ఖండము-IIలోని ఉప-ఖండములు (iv), (v), (vi) మరియు (vii)లను వదిలివేయవలెను.

(ii) ఈ స్విస్ ఛాలెంజి పద్ధతికి ఈ క్రింది ఉప-ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(x) సమర్ధ ప్రాధికార సంస్థ యొక్క ఆమోదమునకు లోబడి ప్రాజెక్టు విషయంలో అనుసరించబడు పద్ధతిని పైన పేర్కొనిన స్విస్ ఛాలెంజి అప్రోచ్ పాటించవలెను.".

(iii) "పోటీతత్వ బిడ్డింగు" అను శీర్షిక క్రింద ఖండము-IIIకు గల ఉప-ఖండము (vii) ను వదిలివేయవలెను.

12. ప్రధాన చట్టములోని 20, 22, 23, 24, 25 మరియు 30వ పరిచ్ఛేదములలోని "మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ" అను పదములకు బదులుగా "ప్రభుత్వము" అను పదమును ఉంచవలెను. 20, 22, 23, 24, 25 మరియు 30వ పరిచ్ఛేదములకు సవరణ.

56, 57, 58, 59, 60 మరియు 62వ పరిచ్ఛేదములను వదిలివేయుట.

13. ప్రధాన చట్టములోని 56, 57, 58, 59, 60 మరియు 62వ పరిచ్ఛేదములను వదిలివేయవలెను.

63వ మరియు 64వ పరిచ్ఛేదములకు సవరణ.

14. ప్రధాన చట్టము యొక్క 63వ మరియు 64వ పరిచ్ఛేదములలోగల "మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ" అను పదములు ఎక్కడవచ్చినను వాటికి బదులుగా "ప్రభుత్వము" అను పదమును ఉంచవలెను.

65వ పరిచ్ఛేదమును వదిలివేయుట.

15. ప్రధాన చట్టములోని 65వ పరిచ్ఛేదమును వదిలివేయవలెను.

69వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టములోని 69వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో గల "లేదా మౌలిక సదుపాయాల ప్రాధికార సంస్థ యొక్క ఉత్తర్వు లేదా ఆదేశము" అను పదములను వదిలి వేయవలెను.

78వ పరిచ్ఛేదమును వదిలివేయుట.

17. ప్రధాన చట్టములోని 78వ పరిచ్ఛేదమును వదిలివేయవలెను.

84వ కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

18. ప్రధాన చట్టము యొక్క 83వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

"పరివర్తన కాలిక నిబంధన.

84. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకల్పించు (రెండవ సవరణ) చట్టము, 2016 యొక్క ప్రారంభ తేదీన మరియు అప్పటి నుండి, మౌలికసదుపాయాల ప్రాధికార సంస్థ సమక్షమున పెండింగులో ఉన్న ఏదేని ప్రాజెక్టుకు సంబంధించిన ఏవేని అన్ని ప్రొసీడింగులు లేదా ఏదేని ప్రొసీడింగు, సదరు 2016 చట్టము ద్వారా సవరించబడునట్లుండు ప్రధాన చట్టపు నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమునకు బదిలీ చేయబడి దాని ద్వారా నిర్వహించబడవలెను.".

2016లోని 5వ అధ్యాదేశము రద్దు.

19. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకల్పించు (సవరణ) అధ్యాదేశము, 2016 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు మరియు కారణాలు

భౌతిక మరియు సామాజిక మౌలిక సదుపాయాల సత్వర అభివృద్ధి మరియు అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అభివృద్ధి పరుచుటలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే అవసరాన్ని దృష్టియందుంచుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకల్గించు చట్టము, 2001ని చేయడం జరిగింది. సదరు చట్టము ఆయా సమయములందు సవరించబడినది. సదరు ప్రధాన చట్టము యొక్క అనేక నిబంధనల క్రింద, ఇతర విషయాలతోపాటు, ప్రాధికార సంస్థకు సలహా మరియు పర్యవేక్షణ కృత్యములను కూడా ఒసగడం జరిగింది. అయితే, కాలక్రమేణా అనేక ప్రాధికార సంస్థలు అదే పనిని రెండు పర్యాయములు జరిపించినట్లు తత్ఫలితంగా ప్రాజెక్టులను ఆమోదించడంలో జాప్యం జరిగినట్లు తెలియవచ్చింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఇటీవలి కాలంలో తన వ్యవహారాలను సరళతరం గావించేందుకు, తీసుకొనిన అనేక చర్యలలో భాగంగా, పారదర్శకత విషయంలో రాజీపడకుండా, ప్రాజెక్టులను ఆమోదించడంలో గల సుదీర్ఘ ప్రక్రియను తగ్గించేందుకు ప్రయత్నించింది. అంతేకాక 'స్విస్ ఛాలెంజ్ అప్రోచ్' విషయంలో ప్రధాన చట్టము యొక్క నిబంధనలలో కొంత సందిగ్ధత చోటు చేసుకోవడం జరిగింది. అందుచేత, సంబంధిత నిబంధనలను సవరించడం ద్వారా వాటిని మరింత సరళతరం చేయవలసి వచ్చింది. అందువలన రాష్ట్ర వీక్షణ సాధన (విజన్ డాక్యుమెంటు)లో పేర్కొనబడినట్లుగా రెండంకెల వృద్ధిని సాధించేందుకు, రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టుల ఆమోదం విషయంలో మంజూరును వేగిరపరచడంతో పాటు సదరు చట్టము క్రింది ప్రక్రియాపరమైన అస్పష్టతలను సులభతరం గావించవలసిన అవసరం ప్రభుత్వానికి ఏర్పడింది.

ఇతర విషయాలతో పాటు ముఖ్యమైన మార్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

(1) 'అమలు ఏజెన్సీ' ఏదేని ప్రభుత్వశాఖ, ఏదేని ప్రభుత్వ కార్పొరేషన్ లేదా ప్రభుత్వ రంగ సంస్థ మొదలైనవిగా నిర్వచించబడినవి.

(2) ఇప్పుడు చట్టము క్రింద సమకూర్చబడిన ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు వదిలివేయబడుచున్నది.

(3) ప్రాధికార సంస్థచే కమిటీల ఏర్పాటునకు వీలుకలిగించు నిబంధన ప్రస్తుతము వదిలివేయబడుచున్నది.

(4) ప్రాధికార సంస్థ యొక్క కొన్ని కృత్యములు వదిలివేయబడుచున్నవి.

(5) ప్రాధికార సంస్థ యొక్క అధికారము, నివేదికను ప్రభుత్వమునకు పంపుటను వదిలివేయుటం జరుగుతున్నది.

(6) మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల భావ వ్యక్తీకరణ విషయంలో ప్రాజెక్టును గుర్తించడానికి ప్రభుత్వము లేదా ఏదేని ప్రభుత్వ శాఖ యొక్క జోక్యాన్ని పరిశీలించడం, మరియు

(7) చట్టంలోని కొన్ని ఇతర పర్యవసాన మార్పులు.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలు కల్గించు చట్టము, 2001 (2001లోని 36వ చట్టము)ను తగురీతిగా సవరించడానికి నిర్ణయించబడినది.

రాష్ట్ర శాసన మండలి అధివేశనావసానమై అప్పట్లో అధివేశనములో లేనందుననూ మరియు పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలెనని నిర్ణయించబడినందుననూ, గవర్నరు, 2016 అక్టోబరు, 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలు కల్గించు (సవరణ) అధ్యాదేశము (2016లోని 5వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేశారు.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశ పెట్టబడుటకు ఉద్దేశిస్తున్నది.

నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకల్పించు (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించలెను.

నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

కె. సత్యనారాయణ రావు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.